




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, నవంబర్ 14, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




# వెన్నుపోటుదారులకు బుద్ధి చెప్పండి

## మహాయుతి కూటమిని ఓడించండి

ముంబై ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి

భారీగా తరలివచ్చిన స్థానిక తెలంగాణ వాసులు

ముంబై: దివంగత శివసేన అధినేత బాల్ ఠాక్రేకు ఏక్‌నాథ్ శిండే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌కు అజిత్ పవార్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి మిలింద్ దేవ్‌రా వెన్నుపోటు పొడిచారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

2లో

# దాడి బీఆర్ఎస్ కుట్రే!

## వెనక ఎంతటి పెద్దవారున్నా ఉపేక్షించం



కేసీఆర్, కేటీఆర్, హరీశ్ తలకిందులుగా తపస్సు చేసినా ప్రభుత్వాన్ని అస్థిరపరచలేరు

కేసు నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో కేటీఆర్ ఒప్పందం

కేసీఆర్ బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా బయటికొచ్చి మాట్లాడాలి

విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొన్నం

హైదరాబాద్: బీఆర్ఎస్ అరాచక శక్తులతో కలిసి కుట్రపూరితంగా దళిత, గిరిజన రైతులను రెచ్చగొట్టి లగచర్లలో జిల్లా కలెక్టర్, ఆర్డీవో స్థాయి అధికారిపై దాడి చేయించిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు తలకిందులుగా తపస్సు చేసినా ఈ ప్రభుత్వాన్ని అస్థిరపర్చలేరని చెప్పారు. లగచర్ల ఘటనలో నిందితుల కాల్ డేటాను సేకరించగా, బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన అభ్యర్థి ఉన్నట్టు తేలిందన్నారు. దీని వెనుక ఎంతటి పెద్దవారున్నా ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం, వారితో చర్చించడం, న్యాయ స్థానాలకు వెళ్లడం వంటి అవకాశాలుండగా, బీఆర్ఎస్ నేతలు రైతులను రెచ్చగొట్టి అధికారులపై

2లో

## జార్ఖండ్ తొలి విడతలో 66% పోలింగ్





# సోషల్ సైకోలపై ఉక్కుపాదం

అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై కేసులు

విచారణకు రావాలని డైరెక్టర్ ఆర్జీవీకి నోటీసులు

స్టేషన్‌లో విచారణకు మాజీ మంత్రి కాకాణి హాజరు

మాజీ మంత్రి అంబటి ఇంటి నుంచి ఒకరి అరెస్టు

నటులు పోసాని, శ్రీరెడ్డిపై వేర్వేరు జిల్లాల్లో కేసులు

2లో



## మీ మోసాలపై నేనే పోస్టు చేస్తా..

దమ్ముంటే నాపై కేసు పెట్టండి

వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా ఈ మేరకు పోస్టు చేయాలని పిలుపునిస్తున్నా

ఎంత మందిని అరెస్టు చేస్తారో చూద్దాం

అరెస్టు చేయడం మొదలు పెడితే నా నుంచే ప్రారంభించండి

2లో

# మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టు.. తర్వాత టార్గెట్ కేటీఆర్?

రిమాండ్ రిపోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన

నరేందర్‌రెడ్డిని కేటీఆర్ ప్రోత్సహించారని వికారాబాద్ పోలీసుల అభియోగం

కుట్ర ఆరోపణలను ఖండించిన బీఆర్ఎస్

తాజా పరిణామాలతో ఎప్పుడేం జరుగుతుందోనన్న ఉత్కంఠ



హైదరాబాద్: రాష్ట్రంలో రాజకీయ వేడి మరింత పెరుగుతోంది. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్, ఇతర అధికారులపై దాడి ఘటనలో బుధవారం కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. అంతేకాదు ఈ కేసులో మొదటి నిందితుడిగా చేర్చారు. హైదరాబాద్‌లో నాటకీయంగా అరెస్టు చేసిన నరేందర్‌రెడ్డిని కోర్టులో హాజరుపరచడం, న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించడం, పోలీసులు ఆయన్ను జైలుకు తరలించడం చకచకా జరిగిపోయాయి. ముఖ్యంగా నరేందర్‌రెడ్డి రిమాండ్ రిపోర్టులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు పేరును ప్రస్తావించడం కలకలం రేపింది. నరేందర్‌రెడ్డిని కేటీఆర్ స్వయంగా ప్రోత్సహించినట్లుగా దర్యాప్తులో వెల్లడైందని... ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు కుట్ర జరిగిందని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. లగచర్లలో దాడి చేసినట్లుగా గుర్తించిన 46 మందిలో 19 మందికి భూములు లేవని తేలిందని ఐజీ చెప్పడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు అధికారులపై దాడిని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తోందని, ఇందులో ఎంతటివారున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో.. తాజా పరిణామాలు ఎటువైపు దారితీస్తాయో, ఎప్పుడేం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కుటుంబాన్ని కలిసి ధైర్యం చెప్పిన కేటీఆర్.. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని నందినగర్ నివాసానికి చేరుకున్నారు. అయితే లగచర్ల ఘటనకు సంబంధించి కేటీఆర్‌ను అరెస్టు చేస్తారనే ప్రచారంతో బీఆర్ఎస్ పార్టీ అప్రమత్తమైంది. పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కేటీఆర్ నివాసానికి చేరుకున్నారు.

## రేవంత్ అల్లుడి కంపెనీ కోసమే ఫార్మా విలేజ్: కేటీఆర్




తెలంగాణ భవన్: తెలంగాణలో సాగుతోంది ఇందిరమ్మ రాజ్యం కాదు.. ఇందిర ఎమర్జెన్సీ పాలన అంటూ తీవ్ర విమర్శలు చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అలాగే.. పట్నం నరేందర్ రెడ్డిది అరెస్ట్ కాదు..

2లో



# సర్కారుపై బీజేపీ సమరం

డిసెంబర్ 1 నుంచి 7 దాకా పాదయాత్రలు

అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహణ

కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి నాయకత్వం

పార్టీలోని సకల శ్రేణులు పాల్గొనేలా కార్యాచరణ

ఈ నెల 16, 17 తేదీల్లో 'మూసీ నిద్ర'కు సమాయత్తం

రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీజేపీ వరుస పోరాటాలు

హైదరాబాద్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు బీజేపీ వేగంగా కార్యాచరణను రూపొందిస్తోంది. ధాన్యం కొనుగోళ్లపై ఇప్పటికే ఈ నెల 9, 11, 13 తేదీల్లో కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు మద్దతు ప్రకటించిన ఆ పార్టీ నేతలు, 16, 17 తేదీల్లో మూసీ ప్రాజెక్టు బాధితుల సమస్యలు తెలుసుకొనేందుకు 'మూసీ నిద్ర'కార్యక్రమానికి సిద్ధమవుతున్నారు. దానికి కొనసాగింపుగా మరో భారీ కార్యాచరణను సిద్ధం చేశారు.

# దాడి బీఆర్ఎస్ కుట్రే!

(మొదటి పేజీ తరువాయి)

దాడులు చేయించడం దుర్మార్గమన్నారు. భట్టి బుధవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పరిశ్రమలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావొద్దని, అభివృద్ధి జరగొద్దనే దుర్మార్గమైన ఆలోచనతో ప్రతిపక్షం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. 'గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్నసాగర్ కోసం భూసేకరణ చేపట్టినప్పుడు ప్రతిపక్ష పార్టీగా ప్రజాస్వామ్యయుతంగా రైతుల పక్షాన గొంతెత్తాం. అధికారులను కలిశాం. న్యాయస్థానాలకు వెళ్లాం. పత్రికల ద్వారా నిరసనను తెలియజేశాం. కానీ ఏనాడు ఇలా దాడులకు తెగబడలేదు'అని భట్టి అన్నారు. ఇలా దాడులు చేయించడం సబబేనా? అని కేసీఆర్‌ను ప్రశ్నించారు.

బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా బయటకు వచ్చి ఈ అంశంపై మాట్లాడాలని కోరారు. అధికారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, కుట్రపూరిత దాడుల పట్ల కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఉద్యోగులు అధైర్యపడకుండా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలని హితవు పలికారు. ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడానికి బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. అత్యంత వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటుచేసి పరిశ్రమల అభివృద్ధితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇచ్చి.. ఇక్కడికొచ్చే పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంలో భాగంగానే రీజినల్ రింగ్ రోడ్%-% ఔటర్ రింగ్ రోడ్ మధ్య పరిశ్రమల ఏర్పాటుకు క్లస్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

ఫార్ములా ఈ-రేస్ కేసు నుంచి తప్పించుకోవడానికి కేటీఆర్ ఢిల్లీకి పోయి బీజేపీ పెద్దలను కలిసి ఒప్పందం చేసుకున్నాడని భట్టి ఆరోపించారు. అందుకే మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయమని పిలుపునిచ్చి బీజేపీకి ఓటేయాలని కేటీఆర్ పరోక్షంగా చెప్పారని ఆరోపించారు. గవర్నర్‌పై సంపూర్ణమైన విశ్వాసం ఉందని, ఫార్ములా ఈ-రేస్ కేసు విచారణకు ప్రభుత్వానికి సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు. గవర్నర్ తిరస్కరిస్తే చట్టం ప్రకారం ఏం చేయాలో అదేవిధంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు రైతుల పట్ల మొసలికన్నీరు కారుస్తున్నారని, అధికారులపై దాడిని వారు కనీసం ఖండించలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

# సర్కారుపై బీజేపీ సమరం

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలు, గత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్రలు నిర్వహించాలని నిర్ణయించారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు వారంపాటు ఈ పాదయాత్రలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ నాయకత్వం వహించనుండగా, బీజేపీలోని కింది స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నేత వరకు అందరూ తప్పనిసరిగా పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా: 2028 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, ఇప్పటి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు వరుస కార్యక్రమాలు చేపట్టాలని బీజేపీ నిర్ణయించింది. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపైనే పోరాట కార్యాచరణ చేపడుతున్నది. పాదయాత్రలో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలపైనే బీజేపీ నేతలు దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. శాసనసభ నియోజకవర్గాల పరిధిలోని మండలాలు, గ్రామాలకు చేరుకునే వీలును బట్టి ఐదు నుంచి ఏడురోజుల పాటు పాదయాత్రలు నిర్వహించనున్నారు.

**రోజుకు 15 నుంచి 17 కి.మీ. యాత్ర**

నియోజకవర్గాల్లో రోజుకు 15 నుంచి 17 కి.మీ. దూరం పాదయాత్ర కొనసాగేలా రోడ్‌మ్యాప్‌ను రూపొందిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లోని నియోజకవర్గాల్లో రోజుకు అంతకంటే ఎక్కువ దూరం యాత్ర చేసే వీలుండటంతో ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి కొందరు నాయకులతో కూడిన బృందాన్ని ఏర్పాటుచేసి పర్యవేక్షణ బాధ్యత అప్పగిస్తారు. ప్రతిరోజు ఎక్కడి నుంచి ఎక్కడి దాకా యాత్ర నిర్వహించాలి? నైట్ హాల్ట్ ఎక్కడ ఉండాలి? అనే అంశాలన్నింటినీ ఈ బృందాలు చూసుకొంటాయి. వచ్చే నాలుగేళ్లపాటు నిరంతరం ప్రజల్లోనే ఉంటూ, ప్రజాసమస్యలపై పోరాడేందుకు పార్టీ పరంగా వివిధ రూపాల్లో చేపట్టబోయే నిరసనలు, ఆందోళ నలకు ఈ పాదయాత్ర పూర్వరంగంగా ఉపయోగ పడుతుందని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభు త్వం మొగ్గుచూపినా, చూపకపోయినా... గ్రామ, మండల స్థాయిల్లో బీజేపీ బలపడేందుకు ఈ పాదయాత్రలు దోహదపడతాయని భావిస్తున్నారు.

**25 ప్రాంతాల్లో మూసీ నిద్ర**

ఈ నెల 16 నుంచి 17వ తేదీ ఉదయం వరకు మూసీ పరీవాహక ప్రాంతాల్లోని 25 ప్రాంతాల్లో మూసీ నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ప్రకాష్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితోపాటు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలంతా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మూసీ పరీవాహక ప్రాంత ప్రజలతో కలిసి భోజనం చేసి బస చేస్తామని వెల్లడించారు. ప్రక్షాళన పేరుతో ఇళ్లను కూల్చితే ఊరుకోబోమని హెచ్చరించారు. బుల్డోజర్లను తమపై నుంచి ఎక్కించిన తర్వాతే ప్రజల ఇళ్లను ముట్టుకోవాల్సి ఉంటుందని అన్నారు.

## జార్ఖండ్ తొలి విడతలో
# 66% పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

జైపూర్: జార్ఖండ్‌లో మొదటి విడతలో భాగంగా బుధవారం 43 స్థానాలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రాత్రి 10 గంటల సమయానికి 65 శాతం ఓటింగ్ నమోదైంది. తొలి దశలో మాజీ సీఎం చంపయీ సొరేన్, మాజీ సీఎం మధు కోడా భార్య, మాజీ ఎంపీ గీతా కోడా సహా 683 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ నెల 20న రెండో విడత పోలింగ్ జరగనుంది. 23న ఫలితాలు వెలువడనున్నాయి. మరోవైపు, దేశ వ్యాప్తంగా 10 రాష్ట్రాల్లోని 31 అసెంబ్లీ సీట్లకు, కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా బుధవారం ఉప ఎన్నికలు జరిగాయి. వయనాడ్‌లో 65 శాతం, అసెంబ్లీ ఉప ఎన్నికల్లో 55 నుంచి 90 శాతం పోలింగ్ నమోదైంది.

# నగరం నడిబొడ్డున 3700 ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయం
# శంకర భగవానుడే శ్రీనగరం నామకరణం చేసిన దివ్య క్షేత్రం

స్వయంభు శ్రీ వెంకటేశ్వర ఆలయంపై
బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస్ శర్మతో
వార్త మిర్రర్ ప్రతినిధి స్పెషల్ స్టోరీ







రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి 3700 ఏళ్ల చరిత్ర ఉంది ఇక్కడ స్వామి వారు ఆదిలక్ష్మి అలివేలుమంగ సమేతంగా దర్శనం ఇస్తారు. గరుడాద్రి, కుక్కుడాద్రి, నీలాద్రి, బ్రహ్మ ,విష్ణు మహేశ్వరుల గుట్టల మధ్య గృహలో కొలువుదీరిన శ్రీనివాసులు స్వామివారికి ద్వార పాలకులుగా హనుమంతుడు, గరుత్మంతుడు ఉన్నారు. 3700 ఏళ్ల చరిత్ర ఉన్న తుక్కుగూడ వెంకటేశ్వర స్వామి ఆలయం శివ కేశవులు, స్వయంభు వెలిసి ఒకే చోట దర్శనం ఇచ్చే క్షేత్రం ప్రతి ఏడాది హెూలీ పౌర్ణమికి ముందు 5 రోజులు ఉత్సవాలు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు, బ్రహ్మశ్రీ పగిడిమర్రి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ స్వయంభుగా భక్తులందరిని కూడా అనుగ్రహించినటువంటి దివ్య క్షేత్రం ఈ క్షేత్రాన్ని స్వయం లోకచిత్రాలను కాంచడానికి దివ్య విమానరోఢై తన పరివారంతో ఆకాశమార్గంలో సంచరిస్తున్న సమయంలో ఈ దివ్య క్షేత్రం స్వామివారి గుర్తించి దివ్య విమానం నుండి కిందికి దిగి ఆదిలక్ష్మి అలివేలుమంగా సమేత వెంకటేశ్వరస్వామిని పార్వతీ సమేతుడై శంకర భగవానున్ని సేవించి స్వయంగా శంకర భగవానుడే శ్రీనగరం నామకరణం చేసిన దివ్య క్షేత్రం అని అన్నారు

# అతిథుల కోలాహలం మధ్య బద్దం శ్రీష జన్మదిన వేడుకలు

**చిన్నారి శ్రీష ను ఆశీర్వదించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్-మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్-ఎమ్మెల్సీ దయానంద్**







నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : నాగోల్ ( పిఎంఆర్) కన్వెన్షన్ హాల్లో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ కుమారుడు ప్రముఖ వ్యాపారవేత్త బద్దం నిఖిల్ గౌడ్-అలేఖ్య కూతురు బద్దం శ్రీష మొదటి పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు, తాత నాయనమ్మ బద్దం భార్గవి- ధనుంజయ్ గౌడ్, తాత అమ్మమ్మ బద్దం వారి బంధు ఘనం చిన్నారితో కేక్ కట్ చేయించి జన్మదిన అభినందనలు తెలిపారు బద్దం వారి పుట్టినరోజు వేడుకలకు హాజరైన ప్రముఖులకు, ప్రముఖ వ్యాపారవేత్తలకు, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులకు, రాజకీయ నాయకులకు, బద్దం ధనుంజయ్ గౌడ్ సాదరంగా స్వాగతం పలికారు

# రేవంత్ అల్లుడి కంపెనీ కోసమే ఫార్మా విలేజ్: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కిడ్నాప్ అని ఆరోపించారు. సీఎం తన సొంత అల్లుడు సత్యనారాయణరెడ్డికి చెందిన ఫార్మా కంపెనీ కోసమే ఫార్మా విలేజ్ అంటూ నాటకాలడుతున్నారని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..'రేవంత్ రెడ్డి తుగ్లక్ విధానాల వలనే లగచర్ల ఘటన జరిగింది. కొడంగల్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి భరతం పడుతాం. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిది అరెస్ట్ కాదు.. కిడ్నాప్. సీఎం సొంత అల్లుడు సత్యనారాయణరెడ్డికి చెందిన ఫార్మా కంపెనీ కోసమే ఫార్మా విలేజ్. సీఎం అల్లుడు సత్యనారాయణరెడ్డి, శరత్‌ల ఫార్మా కంపెనీలను విస్తరించట కోసం ప్రభుత్వం సహకరిస్తుంది. తన ఏడు ఎకరాల భూమి కోల్పోతున్న కారణంగానే సురేష్ కలెక్టర్‌ను అడిగాడు. సురేష్ అనే వ్యక్తి.. బరాబర్ బీఆర్ఎస్ నాయకుడే. నిఘా వ్యవస్థ వైఫల్యం వలనే లగచర్ల ఘటన.. కలెక్టర్ గన్ మెన్లు ఎక్కడ?. ప్రభుత్వ కుట్రకు పోలీస్ ఉన్నతాధికారుల బలికావద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సురేష్ పద్దతిగా.. మర్యాదగా చెప్తే తప్పా?. సొంత పార్టీ కార్యకర్తలతో మా నేతలు మాట్లాడితే తప్పా?. సురేష్ మమల్ని కలవటం తప్పు అయితే.. రాహుల్ గాంధీ రోజూ తిట్టే అదానీని రేవంత్ కలవటం కూడా తప్పే. హైకోర్టులో పిటిషన్లు వేసి ప్రభుత్వం జడ్జీలను కూడా తప్పుదోవ పట్టిస్తోంది. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు.. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ పాలన.రేవంత్ పిచ్చి నిర్ణయాల వలనే కొడంగల్ రగులుతున్నది. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్.. మహారాష్ట్రకు మూటలు మోస్తున్నాడు. రైతుల అక్రమ అరెస్ట్‌లు జరుగుతుంటే సీఎం ఎక్కడ?. షోలాపూర్ చౌరస్తాలో నిలబడినా.. రేవంత్‌ను ఎవరూ గుర్తుపట్టరు. కనీసం ఆయన సతీమణికి కూడా సమాచారం ఇవ్వకుండా నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేశారు. తీవ్రవాదుల మాదిరిగా రైతులను పొలాల వెంబడి తరుముతున్నారు. ఫార్మా విలేజ్ వలన వచ్చే లాభమెంటో ముఖ్యమంత్రి చెప్పాలి. రైతులు తిరుపతి రెడ్డికి ఫోన్ చేసి అడిగితే.. తన్ని భూములు తీసుకుంటామని హెచ్చరించలేదా?. కేంద్ర పెద్దలను నేను కలవటం తప్పు అయితే.. సీఎం గవర్నర్‌ను కలవటం కూడా తప్పే. ఫార్మా సిటీని రద్దు చేస్తామని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి అనలేదా?. అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు అని.. మళ్ళీ యూ టర్న్ ఎందుకు తీసుకున్నారు. తనపై దాడి జరగలేదని స్వయంగా కలెక్టర్ చెప్తుంటే.. ఐజీ దాడి జరిగిందంటున్నారు.





## ఫోన్ టాపింగ్ లో నోటీసులు వచ్చాయని పైళ్ళ శేఖర్ రెడ్డి పై అసత్య ప్రచారాలు

### ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు విష ప్రచారాలు

### మీడియా సమావేశంలో ఏ.వి కిరణ్ కుమార్ – జనగాం పాండు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి ఫోన్ టాపింగ్ కేసులో నోటీసులు ఇవ్వడం జరిగిందని కొన్ని దినపత్రికల్లో ప్రచురించడం పై మీడియా సమావేశం నిర్వహించిన బిఆర్ఎస్ భువనగిరి పట్టణ అధ్యక్షులు ఏ.వి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి ఎలాంటి నోటీసులు అందలేదని ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ తిరుపతన్నతో ఫోన్ మాట్లాడి ఫోన్ టాపింగ్ చేశారని అబద్ధ ప్రచారాన్ని కొంతమంది కాంగ్రెస్ నాయకులు కావాలని కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు కాంగ్రెస్ నాయకులు ఎన్నికల హామీల్లో భాగంగా 6 గ్యారంటీలను అమలు చేయనందున ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికి ఈ విధమైన కుట్రలు తెరమీదకి తేవడం జరుగుతుందని తెలిపారు







## డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజ్ పూర్ గ్రామంలో " కంటి వెలుగు" కు విశేష స్పందన

### డాక్టర్ సుమంత్ కంటి దవాఖాన సహకారంతో ఉచిత వైద్య పరీక్షలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్)

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది, డాక్టర్ సుమంత్ కంటి దవాఖాన భువనగిరి సహకారంతో నిర్వహించిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరం లో ముఖ్య అతిథిల చేతుల మీదుగా ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు అనంతరం డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్పూర్ గ్రామంలో కంటి సమస్యలు విముక్తి కొరకు ఈ కార్యాన్ని చేపట్టాలని తెలిపారు కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు భవిష్యత్తులో విద్య, వైద్యానికి సంబంధించిన మరెన్నో కార్యక్రమాలు చేపడతానని తెలిపారు ఈ కార్యక్రమానికి భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు ,ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్ ,గ్రామ మాజీ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు




## జెల్ల వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన

### - జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయకుమార్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

పగిడి ప్రతాప్ రెడ్డి గార్డెన్ లో కీ.శే జెల్ల గోవర్ధన్ –విజయలక్ష్మి ల కుమారుడు అంకిత్–శ్వేతల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయకుమార్, వారి కుమారుడు ఐటిపాముల అర్జున్, జెల్ల అరుణ్–సునీత తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్13

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ సత్య హాస్పిటల్ యాజమాన్యం అందె సత్యనారాయణ ఆద్వర్యంలో బోర్నపెల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డా. అందె ఉదయ్ జనరల్ ఫిజీషియన్ వైద్యులు సుమారు 200మందికి వైద్య సేవలు అందించారు. ఈసీజీ, బ్లడ్ గ్రూప్, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసారు. ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ..పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని ప్రజలు ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పదం రాజు, మల్యాల జలపతి, కోల శ్రీనివాస్, కొడిపెల్లి ఆంజనేయులు, ఉప్పు లక్ష్మణ్, యువకులు పాల్గొన్నారు.

# మాజీ సింగిల్ విండో చైర్మన్ మందడి ఎల్లారెడ్డి కన్నుమూత

### ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)... చర్లపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ మర్రిగూడ వాసి మందడి ఎల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటు అని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు నంద్యాల నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మర్రిగూడ లో మంగళవారం రాత్రి అనారోగ్యంతో మరణించిన మందడి ఎల్లారెడ్డి పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ మండలంలో చర్లపల్లి సింగిల్ విండో చైర్మన్ గా మర్రిగూడ సిపిఎం నాయకులుగా గతంలో పేదలు, రైతాంగం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. మర్రిగూడెం లో సర్పంచిగా ఎంపీటీసీగా సిపిఎం అభ్యర్థులు గెలవడం కోసం పనిచేశారని అనంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని కొనియాడారు. ఎలక్ట్రిసిటీ స్తంభాల మ్యానుఫ్యాక్చరింగ్ కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి నాణ్యమైన స్తంభాలను తయారు చేయడం కార్మికులకు గిట్టుబాటు కూలి వచ్చే విధంగా తద్వారా ట్రేడ్ యూనియన్ నిర్మాణం నల్గొండ పట్టణంలో చేశారని కొనియాడారు. వారి మరణం మర్రిగూడ ప్రజలకు తీరని లోటు అని తెలిపారు. వారి మరణానికి సిపిఎం తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తుందని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి న్యాయవాదుల సంఘం జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య నల్లగొండ పట్టణ మండల కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, నలపరాజు సైదులు, న్యాయవాది నిమ్మల భీమార్జున్ రెడ్డి నల్లగొండ జిల్లా మండల పట్టణ నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి కోట్ల అశోక్ రెడ్డి, సలీం కత్తుల యాదయ్య, నంద్యాల వేణు లింగస్వామి కుడుతాల భూపాల్, గౌరీదేవి మధు, మాజీ ఎంపీపీ బొజ్జ మారెమ్మ, వెంకన్న,మహేష్, తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో నవీన్ మృతి

### యువ కానిస్టేబుల్ ని కోల్పోవడం బాధాకరం

### తీవ్ర దిగ్భ్రాంతి సంతాపం వ్యక్తం చేసిన

### సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 13



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట గ్రామానికి చెందిన పెంబర్తి నవీన్, కానిస్టేబుల్, వయస్సు 38 సంవత్సరాలు, 2012 బ్యాచ్, కోహెడ పోలీస్ స్టేషన్ లో రైటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు .నిన్నటి రోజున 12-11-2024 రాత్రి విధులు ముగించుకొని తిరిగి సిదిపేటకు వస్తుండగా మార్గమధ్య చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఇబ్రహీం నగర్ గ్రామ శివారులో తాను నడుపుతున్న కారు అదుపుతప్పి డివైడర్ మధ్యలో నుండి పక్కకు వెళ్లి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సుకు డికోటగా తీవ్ర గాయాల ప్రమాద స్థలంలోనే మరణించడం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న చిన్నకోడూర్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.మృతుడు నవీన్ కి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా చనిపోయినందుకు సంతాపం వ్యక్తం చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున రావలసిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు.సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి మృతదేహంపై పుష్పగుచ్ఛాలు వేసి నివాళులర్పించి డిపార్ట్మెంట్ తరఫున అండగా ఉంటామని కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, కోహెడ ఎస్సై పుల్ల అభిలాష్ ,చిన్నకోడూరు ఎస్సై బాలకృష్ణ, అక్కన్నపేట ఎస్సై విజయ్ భాస్కర్, పోలీస్ అధికారులు సిబ్బంది బ్యాచ్ మెంట్ మిత్రులు నవీన్ స్వస్థలం రాజక్క పేట మండలం దుబ్బాక గ్రామానికి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్ఛాలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల గురించి ప్రభుత్వం తరఫున 20 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతక్రియ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,తోటి బ్యాచ్ మెంట్ పోలీసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ లో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి గోశిక కరుణాకర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 13

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు డిసెంబర్ 15,16,17, తేదీల్లో చౌటుప్పల పట్టణం కేంద్రంలోని జరగడం ఎంతో సంతోషం అని సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం పార్టీ మున్సిపాలిటీ సంయుక్త సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కందాల రంగారెడ్డి తిరందాసు గోపి రోడ్డ అంజయ్య స్ఫూర్తితో చౌటుప్పల్ మండలంలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించి పోరాడి సాధించుకున్న చరిత్ర ఉన్నది. జిల్లాలోని చౌటుప్పలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించడం ఈ సభల సందర్భంగా డిసెంబర్ 15 రోజున గొప్ప బహిరంగ సభ నిర్వహించుకోవడం మాకు ఎంతో సంతోషమని అన్నారు. ఈ మహాసభల సందర్భంగా డిసెంబర్ 14 తేదీ నాడు ఇంటికో ఎర్రజెండా ఎగరవేసి వేలాదిగా డిసెంబర్ 15 నాడు జరిగే బహిరంగ సభకు రావాలని 16 17 తేదీలలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసే ప్రతినిధులను స్వాగతం పలకాలని జిల్లా మహాసభలను జయప్రదం చేసేంతవరకు చౌటుప్పల మున్సిపాలిటీ ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బండారు నరసింహ, అవ్వారి రామేశ్వరి,మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల దాసు,ఆకుల ధర్మయ్య,కమిటీ సభ్యులు బొడ్డు అంజిరెడ్డి, దాడి సురేందర్ రెడ్డి,తూర్పునూరి మల్లేష్, కనకయ్య, ఈదయ్య,జంగయ్య,రేష్మ, భావనలపల్లి స్వామి, పరిణి ధర్మారెడ్డి, బాతరాజు దశరథ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీశ్రీశ్రీ సుర మాంబ - కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణ, బోనాల మహొత్సవానికి సర్వం సిద్ధం

### సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 13

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సుర మాంబ – కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణ, బోనాల మహొత్సవానికి సర్వం సిద్ధం చేసినట్లు వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్, తెలిపారు. బుధవారం దేవస్థానం ఆవరణలో 8 గంటలకు మామిడి తోరణం, దేవతామూర్తుల అలంకరణ, గణపతి పూజా 9:30 నిమిషాలకు కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 14వ తేదీన ఉదయం 8 గంటలకు గౌడ కులస్తుల ఇండ్ల నుండి జల బిందెలు, శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడి వద్దకు తీసుకురావడం జరుగుతుందని, ఉదయం 9:30 నిమిషాలకు హెూమం కార్యక్రమం,11 గంటలకు పంచామృతాలతో స్వామివారికి జలాభిషేకం వస్త్రాలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అనం తరం 2:30 నిమిషములకు మోకు, ముస్తాదులకు పూజా కార్యక్రమం, సాయంత్రం 5:30 నిమిషములకు అష్టదిగ్బంధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు.15వ తేదీ ఉదయం 9:30 నిమిషములకు రామాలయం దేవస్థానం నుండి ఉత్సవమూర్తుల విగ్రహాలను ఊరేగింపుగా తెచ్చుట కార్యక్రమం, ఉదయం 10 గంటలకు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి ఎదుర్కోలు కార్యక్రమం, ఉదయం 10:30 నిమిషాలకు శ్రీశ్రీశ్రీ సురమాంబ – కంఠ మహేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవం వేద పండితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. 16వ తేదీ నాడు ఉదయం 10 గంటలకు స్వామివారికి గౌడ కులస్తులు బోనాలు సమర్పిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమాలకు గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్య గౌడ్, గౌరవ సలహాదారులు తూర్పునూరి మల్లేష్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బత్తుల శ్రీశైలం గౌడ్, ప్రధాన కార్యదర్శి తూర్పునూరి వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్ సుంద గళ్ళ విజయ,చెవగోని వెంకటేష్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, సహాయ కార్యదర్శులు మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, తూర్పునూరి బాబుగౌడ్, కోశాధికారి ఉప్పాగుల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



### పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన కొంతం భాస్కర్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 13

చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త వల్లబోతు స్వామి గత కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఇట్టి విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కొంతం భాస్కర్ రెడ్డి వల్లబోతు స్వామికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఇట్టి ఆర్థిక సహాయాన్ని బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో వల్లబోతు స్వామి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల శ్రీహరి గారు మాట్లాడుతూ ధర్మోజి గూడెం గ్రామంలో ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉండి ఆదుకునే ఆపద్బాంధవుడు కొంతం భాస్కర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గం మాజీ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, ఊదరి లింగయ్య, ఐతరాజు లక్ష్మయ్య, ఎంగలి భీమ్ రెడ్డి, చెన్నోజు విజయ్ చారి, బత్తుల వినోద్, జంగం సందీప్ ఐతరాజు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



### రైస్ మిల్లులను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

### మద్దతు ధర ఇవ్వకుంటే తీవ్ర చర్యలు ఉంటాయి

మిర్యాలగూడ నవంబర్ 13:-( వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామపంచాయతీ పరిధిలోని రైస్ మిల్లులను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ బుధవారం తనిఖీ చేసి ధాన్యానికి మద్దతు ధర గురించి ఆరా తీశారు. సాంబశివ రైస్ ఇండస్ట్రీస్ లో మిల్లు యజమానులు, సిబ్బంది, రైతులతో మాట్లాడారు ధాన్యానికి క్వింటాలుకు మద్దతు ధర రూ.2,360 నుండి 2,370 వరకు చెల్లిస్తున్నట్టు తెలిపారు. ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలని ఆయన కోరారు. ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని లేకుంటే తీవ్ర చర్యలుంటాయన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్.హరిబాబు, డిప్యూటీ తహశీల్దార్ జావేద్, మండల వ్యవసాయ అధికారి సైదానాయక్, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ లున్నారు



## సమగ్ర సర్వే లో కుటుంబ వివరాలను నమోదు చేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ నవంబర్ 13:-( వార్త మిర్రర్)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య ,ఉపాధి ,కుల సర్వేలో భాగంగా బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుటుంబ సర్వే బృందం వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంపూర్ణ సమాచారం అందించారు. ప్రజలు సర్వేకు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, జెఏ.శంకర్, ఎన్యుమరేటర్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా రామారావు నేలపాటి రామారావు

### - తనకు పదవికి రావడానికి సహకరించిన మధు యాస్కి గౌడ్ ని కలిసి ధన్యవాదాలు తెలిపిన రామారావు



ఎల్బీనగర్,13 నవంబర్ హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ బుధవారం ప్రకటిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం లో ఎల్బీనగర్ నియోజకవర్గం, వనస్థలిపురం డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేలపాటి రామారావు కమిటీ డైరెక్టర్ గా నియామకం చెందారు. అసెంబ్లీ, ఎన్నికలలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన మధు యాస్కి కి గౌడ్ గెలుపు కోసం, పార్లమెంటు ఎన్నికలలో పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం రామారావు గౌడ్ శక్తి వంచన లేకుండా కృషి చేశారు. అప్పటి నుండి మధు యాస్కి గౌడ్ తో నమ్మకంగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్నందుకు గుర్తించిన మధు యాష్కీ గౌడ్ రామారావును మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా రామారావు మాట్లాడుతూ తనకు పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాస్కి గౌడ్ లతోపాటు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని రామారావు తెలిపారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ ను బుధవారం తన నివాసంలో కలిసి పూలబోకెను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి రామారావు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, రమేష్ నాయక్, గాడిపర్తి నరసయ్య, ఉప్పలపాటి బాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సగరుల హక్కుల సాధన కోసం పోరాడుతాం

### తెలంగాణ సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో సగర సంఘాలను బలోపేతం చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. హనుమకొండ లో జరిగిన సగర జిల్లా కార్యవర్గ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది సగరులను ఏకం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వాలు, పాలకులు సగరులపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కుల సర్వే లు తమ కులాన్ని వృత్తి కులంగా గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వంలో పని చేస్తున్న అధికారులు కొన్ని కులాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వంలోని అధికారుల తీరు మారకపోతే వారి కుట్రలను బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. ఆర్థికంగా రాజకీయంగా వెనుకబాటుకు లోనైనా సగరులను ఆదుకోవడం కోసం కావలసిన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు.



## వ్యాసరచన పోటీలులో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 13

చౌటుప్పల్ మండల కేంద్రంలోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ మహంతి వైష్ణవి పాల్గొన్నారు. తనంతరం కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ మహంతి వైష్ణవి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతుల ప్రధాన ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలల హక్కుల కోసం వారి చట్టాల కోసం మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. అదేవిధంగా చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. సమాజం పట్ల అవగాహనతో ముందుకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు తాడురి పరమేష్, కార్యదర్శి రాపోలు వేణు సహాయ కార్యదర్శి జల్లా రమేష్, సభ్యులు జక్కర్తి శేఖర్, న్యాయవాదులు ఎలమొని శ్రీనివాస్, తడక మోహన్, బాల్యం వెంకట చలపతి, ఎండి ఖయ్యాం పాషా, జంగయ్య, సత్యనారాయణ, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17, 18న గ్రూప్ -3 పరీక్షలు

### మిర్యాలగూడలో 28 కేంద్రాలు తహసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ, నవంబర్ 13:- (వార్త మిర్రర్)నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 17, 18న నిర్వహిస్తున్న గ్రూప్ - 3 పరీక్షలకు మిర్యాలగూడలో 28 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు విలేకరులకు తెలిపారు. మంగళవారం ఆయన హరిబాబు మాట్లాడుతూ ఈనెల 17న ఉదయం, మధ్యాహ్నం రెండు పరీక్షలు జరగనుండగా ఈనెల 18న ఒక పరీక్ష జరగనుందని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాలను పట్టణంలోని రెడ్డి కాలనీ విజేత డిగ్రీ కళాశాల, చర్చి బజార్ కెఎల్ఎన్ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల మెయిన్ బజార్, శస్త్ర హైస్కూల్ జ్యోతి హాస్పిటల్ ఎదురుగా, ఎస్ఆర్డిజి హైస్కూల్ జ్యోతి హాస్పటల్, నారాయణ జూనియర్ కళాశాల జ్యోతి హాస్పిటల్ వద్ద, నారాయణ హై స్కూల్ రెడ్డి కాలనీ నాగార్జున డిగ్రీ పీజీ కళాశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పోస్ట్ ఆఫీస్ సమీపంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సుందర్ నగర్, ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో శ్రేష్ట హైస్కూల్, విద్యానగర్, ఆర్యన్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యానగర్, చైతన్య హై స్కూల్ హౌసింగ్ బోర్డ్ వెంకటేశ్వర టెంపుల్, కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుంటూరు రోడ్ ఈదులగూడ, మిర్యాలగూడ మండలం శ్రీ ప్రకాష్ రెసిడెన్షియల్ స్కూల్ అవంతిపురం, తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల కళాశాల అవంతిపురం మార్కెట్ యార్డ్ సమీపంలో, కాకతీయ హై స్కూల్ అశోక్ నగర్, వాగ్దేవి జూనియర్ కళాశాల రిలయన్స్ ట్రెండ్స్ సమీపంలో, సినాప్సి జూనియర్ కళాశాల అశోక్ నగర్, సాకేత జూనియర్ కళాశాల కెఎల్ఎన్ బాలికల హనుమాన్ పేట, శ్రీ చైతన్య స్కూల్ కేశవ్ నగర్ కాలనీ రియాన్ బీఈడీ కళాశాల




## మిర్యాలగూడ మున్సిపాలిటీలో విచిత్రం

### వైరల్ అవుతున్న మున్సిపల్ చైర్మన్ ,కమిషనర్ లా కార్టూన్

మిర్యాలగూడ నవంబర్:- 13 (వార్త మిర్రర్ ప్రతినిధి) పదేళ్లు మున్సిపాలిటీలో అధికారం చెలాయించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మున్సిపల్ పరిధిలో జరిగిన నిర్మాణాలు, అక్రమ నిర్మాణాల గురించి టౌన్ ప్లానింగ్ అధికారులను కోరడం వింతగా ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. చైర్మన్ సమాచారం కోరుతూ ఈ నెల 3న రాసిన లేఖ ఒక కౌన్సిలర్ చేతికి దక్కడంతో ఆ లేఖను వైరల్ చేశారు. లేఖ కింద కార్టూన్ వేసి దొంగే తాళం దాపెట్టి నాతాళం పోయింది ఎలా అడిగినట్టు ఉన్నది. యిగో గత పదేళ్లు మీరు చైర్మన్ పదవిలో ఉన్నారు మీ కన్నా నాకు ఏం తెలుసు అనే కమిషనర్ సమాధానం ఇచ్చినట్టు కార్టూన్. మిర్యాలగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్లకు ఈ నెల 3న పంపిన లేఖలో ఇప్పటివరకు భవన నిర్మాణ అనుమతుల, అనుమతి లేని అనధికార భవనాలపై తీసుకున్న చర్యల గురించి ఈ నెల 11లోగా ఇవ్వాలని కోరారు.



## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి

### శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ పత్రిక అందజేత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 13 చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈనెల 15, 16వ తేదీన శ్రీశ్రీశ్రీ సురమాంబ - కంఠ మహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, మరియు బోనాల మహోత్సవం సందర్భంగా బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందగళ్ల సతీష్ గౌడ్, తొర్పునూరి రవి,దితరులు పాల్గొన్నారు.




## పద్మశాలి కుల సంఘం సభ్యులకు ఉచిత గుండె వైద్య శిబిరం.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 13

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం, అల్లిపూర్ గ్రామీణ వైద్యుల మరియు మాజీ ప్రజా ప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ పద్మశాలి కుల సంఘ సభ్యులకు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో 120 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆసుపత్రి డాక్టర్ విజయ్ వైద్య ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... పద్మశాలి కుల సంఘం సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా సెలవులతో సంబంధం లేకుండా రాత్రి పగలనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు సిరిపురం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి మిట్టపెల్లి రాజేందర్, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణ%శీ%, పద్మశాలి యువజన సంఘం అధికారులు బోగ నర్సయ్య, ఎంబారి వెంకటేష్, మాజి సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి-వెంకటేష్, గ్రామీణ వైద్యులు మోర గణేష్, యాధవనేని రాజలింగం, చిలివేరి మహేష్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.



వెంకట్రాది పాలెం, మిర్యాలగూడ మండలం గురుకుల బాలికల రెసిడెన్షియల్ స్కూల్ కళాశాల శ్రీనివాస్ నగర్ మిర్యాలగూడ మండలం తెలంగాణ మోడల్ స్కూల్ తుంగపహాడ్, శ్రీ గౌతమి జూనియర్ కాలేజ్ టాకా రోడ్, ఎస్పిఆర్ స్కూల్, శివాని హై స్కూల్, సంతోష్ నగర్, అభ్యాస్ టెక్నో హై స్కూల్ సంతోష్ నగర్, శ్రీ చైతన్య హై స్కూల్ కృష్ణ కాలనీ బైపాస్ రోడ్, మీనా ఇంజనీరింగ్ మహిళా కళాశాల రామచంద్ర గూడెంలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ పరీక్షలు జరగనున్నాయని అభ్యర్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.

## అక్షయ ఆకృతి ఎన్జీవో ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులకు మెడికల్ క్యాంప్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 13

చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం గ్రామ పంచాయతీలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో,అక్షయ ఆకృతి ఎన్జీవో ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్లో దాదాపు 300 మంది విద్యార్థులు మరియు బోధనేతర సిబ్బందికి చెవి, ముక్కు, గొంతు పరీక్షలు మానసిక విషయాల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా, మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సి హెచ్. బాలకృష్ణ మాట్లాడుతూ ,అక్షయ ఆకృతి ఎన్జీవో నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అలాగే, ఇతర ఎన్జీవో లు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన వారికి సేవలు అందించాలని గురుకులాల్లో ఇటువంటి క్యాంప్స్ నిర్వహణ మరింత అవసరం అని పేర్కొన్నారు.



## మిర్యాలగూడలో జరిగే గ్రూప్-3 పరీక్ష బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు శిక్షణ

మిర్యాలగూడ, నవంబర్ 13:-( వార్త మిర్రర్)

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17, 18న గ్రూప్-3 పరీక్షలు జరగనున్నాయి. ఈనెల 17న ఉదయం మధ్యాహ్నం రెండు పరీక్షలు జరగనుండగా ఈనెల 18న ఉదయం పరీక్ష జరగనుంది. ఆయా పరీక్షల బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు బుధవారం మిర్యాలగూడ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బయోమెట్రిక్ అభ్యర్థుల నుంచి తీసుకొనే విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు, పరీక్షల నిర్వహణ ఆర్సిఓ వెంకటరమణ, టిజిపిఎస్సి అధికారులు, 56 మంది ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ హరిబాబు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణం, మండలంలో గ్రూప్ 3 పరీక్షలకు 28 కేంద్రాలను ఏర్పాటు చేశామని పక్కడ్బందీ ఏర్పాట్ల నడుమ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలకు హాజరై అభ్యర్థులకు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులందరూ టీజిపిఎస్సి నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు.

## దుబాయ్ లో జగిత్యాల జిల్లాకు చెందిన వివాహిత మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 13

జగిత్యాల జిల్లా కథలాపూర్ మం. అంబారిపేట కు చెందిన వివాహిత ఎన్నమనేని సుప్రియ (35) దుబాయ్ లో మృతి చెందారు.రాయికల్ మం. కుమ్మరిపల్లి కి చెందిన సుప్రియకు కథలాపూర్ మండల%శీ% అంబారీపేట కు చెందిన ఎన్నమనేని శ్రీనివాస్ రావు తో 14 సం. క్రితం వివాహం జరిగింది..ఉద్యోగ రీత్యా దుబాయ్ లో ఉంటున్న దంపతులు, ఎప్పటిలాగే ఉద్యోగానికి వెళ్లిన భర్త శ్రీనివాస్ రావు, పిల్లలు స్కూల్ నుంచి ఇంటికి వచ్చే సరికి వివాహిత సుప్రియ ఇంటిలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు, ఈ వార్త తెలిసిన వెంటనే కుమ్మరి పెల్లి, అంబరిపేట గ్రామం లోని కుటుంబలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సి ఉంది.



## రైతాంగానికి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

డిండి నవంబర్ 13 వార్త మిర్రర్ :

డిండి మండల పరిధిలోని సింగరాజు పల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ శాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు మరియు కాంట్రాక్టర్ తో కలిసి పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా సంబంధిత అధికారులను రిజర్వాయర్ కు సంబంధించిన పనుల వివరాలు ప్రస్తుతం చేపట్టాల్సిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టు పేరిట వేల కోట్లు ఖర్చు చేసి ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు విమర్శించారు.కనీసం ప్రాజెక్టుకు నీటివాటా సాధించలేకపోయారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మాజీ జడ్పీటిసి దేవేందర్ రావు,ముఖ్య నాయకులు యాదగిరి రావు,గోవర్ధన్ రావు,హన్మంతు రెడ్డి,వెంకట్ రెడ్డి, జంగయ్య, లింగమయ్య,శ్రీను, బాధ్య, రాజు,లక్ష్మన్,గోపాల్,వెంకటయ్య,వేట వెంకటయ్య, లక్పతి నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, గడ్డమిది సాయి ఇరిగేషన్ ప్రాజెక్టుల అధికారి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ పేరుతో రైతులను మోసం చేసింది

**-నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఫోర్త్ సిటీ పేరుతో రైతులను మోసం చేస్తుంది**

**-సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఫార్మాసిటీ రైతుల పక్షాన ఎందుకు మాట్లాడలేదు**

**-ఫోర్త్ సిటీ భూ బాధితులకు న్యాయపరమైన నష్టపరిహారం ఇవ్వాలి - శ్రీరాములు అందెల**



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ).. నవంబర్ 13 ==

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం ఫోర్త్ సిటీ ఏర్పాటలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తెలిపారు. అలాగే అగర్మియ గూడ, లేమూరు, తిమ్మాపూర్, రాచులూరు ఈ నాలుగు గ్రామాల రైతుల దగ్గర నుండి ఫోర్త్ సిటీ వరకు 300 ఫీట్ల రోడ్డు కోసం వారి భూములను ప్రభుత్వం తీసుకుంటుందని దాని విలువ ఎకరాకు 5 నుండి 6 కోట్ల వరకు పలుకుతుందని కానీ ప్రభుత్వం మాత్రం 19 లక్షలు చెల్లిస్తామని అంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు వారు అడిగిన విధంగా పరిహారం చెల్లించాకే తదుపరి పనులు చేపట్టాలని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి జిల్లా మంత్రిగా ఉన్నప్పుడు ఫార్మాసిటీ భూ బాధితులకు ఎందుకు అండగా నిలపడలేదని ఇప్పుడు తన రాజకీయ మనుగడ కోసం మొసలి కన్నీరు కాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మాసిటీ పేరుతో నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల దగ్గర నుండి సేకరించినటువంటి 15 వేల ఎకరాలలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయబోతుందని రైతులకు మరియు నియోజకవర్గ ప్రజలకు స్పష్టం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు వారి పక్షాన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోర్పునూరి రవి గౌడ్.



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 13

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈనెల 15, 16వ తేదీన శ్రీశ్రీశ్రీ సురమాంబ - కంఠ మహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, బోనాల మహోత్సవం సందర్భంగా బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోర్పునూరి రవి గౌడ్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు.




## ఉర్సు ఉత్సవానికి డా, ర్యాకల శ్రీనివాస్ ని ఆహ్వానించిన ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి పట్టణ కేంద్రంలో 17వ తారీకు జరిగే ఉర్సు ఉత్సవానికి హాజరుకావాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రాన్ని అందించిన ఉర్సు ఉత్సవ కమిటీ నాయకులు ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలతో సమాజంలో శాంతి సౌ భ్రాతృత్వం వెల్లువిరుస్తాయని భువనగిరిలో జరిగే ఉర్సు ఉత్సవానికి హాజరవుతానని తెలిపారు


## పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యం.! జీవితాన్ని తీర్చిదిద్దేది పుస్తకమే

### స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

బాలల దినోత్సవం సందర్భంగా స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ పుస్తకమే సమాజ మార్పులను ముఖ్య పాత్ర పోషిస్తుంది అని అన్నారు శాస్త్ర సాంకేతికత పరిజ్ఞానం ఎంత పెరిగిన పుస్తక పఠనంతో వచ్చే జ్ఞానం శాశ్వతం అని అన్నారు పుస్తక పఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యమవుతుందని పుస్తకాలు విజ్ఞాన నేస్తాలని సాంకేతికత ఎంతగా పెరిగిన పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత తగ్గలేదని తల్లిదండ్రులు తమ పిల్లలను ఉపాధ్యాయులు తమ విద్యార్థులను పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని పుస్తక పఠనం పెరగడం ద్వారా మెరుగైన ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



## యువత స్వయం ఉపాధితో ఎదగాలి స్వయం కృషిని అభినందించిన..మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కల్వకుర్తి.కడ్తాల్ నవంబర్ 13 వార్త మిర్రర్ ప్రతినిధి:- పల్లెటూరి నుంచి పట్టణాల్లో వ్యాపారం చేసే స్థాయికి ఎదిగిన అనుమస్ పల్లి గ్రామానికి చెందిన గిరిని మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అభినందించారు. పట్టణంలోని సాయి కృష్ణా నగర్ కాలనీ, సరూర్ నగర్ లో శ్రీ ద్వారకా కిచెన్ పేరుతో ఏర్పాటు చేసిన రెస్టారెంట్ ని స్థానిక నాయకులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయం కృషితో తమ కాళ్ళపై నిలబడి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే ఈరోజు కడ్తాల్ మండలం హనుమాస్ పల్లి గ్రామానికి చెందిన గిరి తన స్వయం కృషితో సాయి కృష్ణ నగర్ సరూర్నగర్ లో వ్యాపారం మొదలుపెట్టడం ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే యువత ఎవరికోసం ఎదురు చూడకుండా తమకు తోచిన వ్యాపారాన్ని ప్రారంభించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ మాజీ సర్పంచులు లక్ష్మీనరసింహారెడ్డి శంకర్ నాయకులు జగన్ గౌడ్ రామకృష్ణ శ్రీను దేవుల మురళి వెంకటేష్ గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అనకాపల్లి జిల్లా పోలీసులు 8వ విడతలో రికవరీ చేసిన 200 (రూ.30 లక్షల విలువగల) మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన జిల్లా పోలీసులు.




విశాఖపట్నం వార్త మిర్రర్ ఇప్పటివరకు మొత్తం సుమారు 3,500 ఫిర్యాదులు నమోదు కాగా, మొత్తం 8 విడతల్లో 2,208 మొబైల్ ఫోన్ల ను (సుమారు విలువ రూ.3 కోట్లు, 07 లక్షల రూపాయలు) పొగోట్టుకున్నవి ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. జిల్లా పోలీసు కార్యాలయంలో " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు తమిళనాడు రాష్ట్రాలు నుండి బాధితుల ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడం తో ఆనందం వ్యక్తం చేసిన బాధితులు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ మిస్సింగ్ పోర్టల్ లో మీ యొక్క పోయిన మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చు అన్నారు. ఆపై వెంటనే ఐటీ కోర్ బృందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు. అలాగే లిమొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్: 93469 12007 కు అని టైప్ చేయడం ద్వారా పోయిన మొబైల్స్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్.ఐ.ఆర్ కట్టకుండా, పోలీసు స్టేషన్ కు వెళ్లకుండా సులభతరం చేసిన జిల్లా పోలీసులు, మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తున్నాం.అనకాపల్లి జిల్లా పోలీసులు అతి తక్కువ సమయంలోనే 8వ విడతలో భాగంగా వివిధ ఉమ్మడి జిల్లాలు అయిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు %ర% పశ్చిమ గోదావరి, కృష్ణా, కడప, తెలంగాణ మరియు తమిళనాడు రాష్ట్రాల నుండి రికవరీ చేసిన 200 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపిఎస్., గారుబుధవారం బాధితులకు అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ గారు మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు 200 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్, సి.సి.ఎస్ పోలీసులు మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీసు స్టేషన్ లకు వెళ్ళడం పై అసౌకర్యంగా ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో సులభతరమైన పద్ధతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ మిస్సింగ్ కేసులలో త్వరితగతిన రికవరీ అవుతున్నందువలన ప్రజలు మొబైల్ మిస్సింగ్ పై ఫిర్యాదులు చేయుటకు ముందుకు వస్తున్నారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరీ అయిన వాటి పరిష్కారం పై అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. సెల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని, జిల్లా ఎస్పీ గారికి, అనకాపల్లి జిల్లా పోలీసులకు సెల్ పోన్లు పొందిన బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఈ మొబైల్ రికవరీ లో విశేష కృషిచేసిన సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ శ్రీమతి కళ్యాణి, ఐటి కోర్ ఎస్సై సురేష్ బాబు, ఐటి కోర్ సిబ్బంది, సి.సి.ఎస్ పోలీసులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## దేవరకొండ వ్యవసాయ శాఖలో అందుబాటులో లేని ఏఓ

**కార్యాలయంలో రైతులకు దర్శనం ఇచ్చే కాళీ కుర్చీలు**

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు**

**ఏఓ కు వత్తాసు పలుకుతున్న అధికారులు**




దేవరకొండ నవంబర్ 13 వార్త మిర్రర్ :

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుంటే.. వ్యవసాయ మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు!అది మరెక్కడో కాదు.దేవరకొండ మండల వ్యవసాయ శాఖ కార్యాలయ దుస్థితి.సిబ్బంది తప్ప కార్యాలయంలో అటెండర్ తప్ప కార్యాలయంలో అధికారులు దర్శనం సందర్భాలు ఎన్నో..దేవరకొండ మండల వ్యవసాయ శాఖ కార్యాలయం లో పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవరకొండ మండలం శేరుపల్లి గ్రామానికి చెందిన బాలు భావోజీ అనే రైతు తనకున్న వ్యవసాయ భూమిలో వరి పంట వేయగా ఆ వరి పంట బాగా కుళ్లిపోయిన స్థితిలో ఉంది. రైతు ఆ వరి పంట కాడలను అలాగే తీసుకొని దేవరకొండ మండల వ్యవసాయ కార్యాలయానికి రాగా కార్యాలయంలో అగ్రికల్చర్ ఏవో కార్యాలయంలో అందుబాటులో లేకపోగా కార్యాలయంలో ఉన్న రైతు కిందిస్థాయి ఉద్యోగి అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్ వచ్చిన రైతుకు ఫర్టిలైజర్ ను పేపర్ పై రాసి ఇవ్వగా ఆ రైతు బిక్కుబిక్కుమంటు ఇది పనిచేస్తుందో లేదో అన్న అనుమానంతో ఏఓ అధికారి ఉంటే దాన్ని క్షుణ్ణంగా పరీక్షించి అవసరమైన ఫర్టిలైజర్ ని రాసిస్తాడని ఆలోచనతో ఉన్న రైతు అనుమానంతో వెనుతిరిగాడు. గడిచినా కొద్దికాలంలో దేవరకొండ మండల వ్యవసాయ అధికారిపై ఆయన ప్రవర్తన బాలేదని రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించడం ఫోన్లో సంప్రదించిన అందుబాటులో లేకపోవడం పట్ల రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రస్తుత పరిస్థితులను కాకుండా గత పరిస్థితుల్లో కూడా మండల వ్యవసాయ అధికారి తీరు ఏమాత్రం బాగాలేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన రుణమాఫీ విషయంలో ఎంతో మంది రైతులు కార్యాలయానికి రాకపోకలు సాగుతున్నాయి కానీ వారి సమస్యలు పరిష్కారం కావడం లేదు. దేవరకొండ మండల వ్యవసాయ అధికారి రైతుల సమస్యల పట్ల క్షేత్రస్థాయిలో ఎక్కడ పరీక్షరించారు ఎక్కడ పని చేస్తున్నారో అధికారికి తెలుసు. ఇదే విషయమై అగ్రికల్చర్ ఏడిఏ ను వివరణ కోరగా అగ్రికల్చర్ ఏవో గ్రామాలలో ఫీల్డ్ పై వెళ్తున్నారని, గ్రామస్థాయి పరిష్కారాల కోసం ఏవో పని చేస్తున్నారని ఆమె చెప్పుకుంటూ వచ్చారు. కార్యాలయంలో పనిచేయని అగ్రికల్చర్ ఏవో గ్రామాలలో రైతుల సమస్యలు పరిష్కరించడానికి వారి వద్దకే వెళ్లి పని చేస్తున్నారని చెప్పడం అతిశయోక్తి. కనీసం కార్యాలయంలో సమయపాలన పాటించకుండా ఉన్నతాధికారులు దేవరకొండ మండల ఏఓ ను వెనకేసుకొరావడం ఎంతవరకు సమంజసం అధికారులకు ఎరుక.

## ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టిఆర్ఎస్వి నేతలు




సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 13... రైతులు...మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ బీఆర్ఎస్వీ ఆధ్వర్యం లో సీఎం రేవంత్ రెడ్డిదిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది.అల్లుడి కోసమే ఫార్మా గిల్లుడని నేతలు ఆరోపించారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ సర్కారు సేకరించిన 12 వేల ఎకరాలు సిద్ధంగా ఉన్నప్పటికీ వాటిని కాదని తన అల్లుడి కోసం ఫార్మాక్లస్టర్ల పేరుతో రైతుల భూములు గుంజుకోవాలని సీఎం రేవంత్రెడ్డి చూస్తున్నారని బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శిలు చటారి దశరథ్, జంగయ్య మాట్లాడుతూ అల్లుడి ఫార్మా కంపెనీ కోసం ప్రజలపై లాఠీచార్జి చేసి రైతులను జైలుకు పంపుతున్నారని మండిపడ్డారు. ఇందుకు లగచర్ల ఘటనే ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అడ్డగోలు విధానాలు, ధనదాహంపై కొడంగల్ ప్రజలు తిరుగుబాటు చేశారన్నారు. 16 మంది రైతులను అదేవిధంగా పట్నం నరేందర్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని రాష్టం లో సబ్బండ వర్గాలను హింసిస్తున్న వ్యక్తి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తలేదు రాక్షసరిపాలన నడిపిస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి అన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రమేష్ గౌడ్,రవి.నాగారం ప్రశాంత్, నరేష్, శీను నాయక్, నాగేందర్ రావు , అవినాష్, శ్రీకాంత్, పవన్ సాయి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా 26న నిరసన

### ఐఎన్టీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్



మిర్యాలగూడ, నవంబర్ 13:- (వార్తా మిర్రర్)కేంద్ర ప్రభుత్వం కార్మిక విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 26 రాష్ట్ర రాజధానులు, జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని ఐఎన్టీయుసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ కోరారు. బుధవారం స్థానిక ఎన్ఎస్పి క్యాంపులోని ఎన్ఎస్ఎల్బిసి యూనియన్ (ఐఎన్టియుసి) కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు మేలు చేకూరే చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని ఆరోపించారు. 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, అదేవిధంగా కర్షక వ్యతిరేక చట్టాలను ఉద్యమం ఫలితంగా రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, అమలు చేయడం లేదని ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కరోనా సమయంలో ఉద్యోగాలు కోల్పోయిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం పని చేస్తున్న ఎన్ఎంఆర్ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని ఆయన అన్నారు. సమావేశంలో ఐఎన్టీయుసి జిల్లా చీఫ్ ఉపాధ్యక్షుడు పరికే వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు చాంద్ పాషా, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు నూకపంగ నాగయ్య, మండల అధ్యక్షుడు వంటేపాక విక్రం, టీ.రాములు, ఎన్. రమేష్, అఫ్జల్, ఎం.ఎ. మతీన్, విజయ్, వీరయ్య, సైదులు, బుచ్చిబాబు, ఖలీల్, సత్యనారాయణలు పాల్గొన్నారు.



### తార్నాక లోని ఎర్ర కుంట చెరువు ను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 13 ....తార్నాక లోని ఎర్ర కుంట చెరువు ను బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారులతో కలిసి సందర్శించారు. గతంలో నాచారం పటేల్ కుంట చెరువు, తార్నాక లోని ఎర్రకుంట చెరువుల కబ్జాలకు సంబంధించి.. చెరువుల పరిరక్షణ సమితి కన్వీనర్ కొమ్మగళ్ళ వెంకటేశ్వర్లు, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు హైడ్రలో ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో స్పందించిన హైడ్రా కమిషనర్ తార్నాక ఎర్ర కుంట చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ స్థాని కుల ను తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కబ్జాదారుల వారికి సం బందించిన డాక్యుమెంట్లు ఆఫీసు కి తీసుకొని రావాలని వారికి నోటీసు లు ఇష్యు చేయాలని సూచించారు. వాటి పై తప్పకుండా చర్యలు తీసుకుంటాం అని హామీ ప్రజలకు హామీ ఇవ్వటం జరిగింది.



## లైన్స్ క్లబ్ నేత్రుత్వంలో ఏరియా హాస్పిటల్ లో 300 మందికి ఉచిత అల్పాహారం

మిర్యాలగూడ నవంబర్ 13:- (వార్త మిర్రర్ ప్రతినిధి) స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం 738 వ రోజు సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఇ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ విల్స్ వనిత డైమండ్ ద్వారా వర్షిని గుప్తా పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు లయన్ స్వప్న మధు, వైస్ ప్రెసిడెంట్ రాజేష్ పుట్టినరోజు సందర్భంగా లయన్ జాయింట్ సెక్రటరీ మంగతాయి దాతృత్వం వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో 300 మందికి పైగా అవసరార్థులకు ఉచిత అల్పాహారం అరటి పళ్ళు కేకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో లయన్ డైమండ్ మా శెట్టి శ్రీనివాసు, బిఎం.నాయుడు, కోలా సైదులు, సింగు రాంబాబు, శంకర్ రెడ్డి, రామ్ రెడ్డి, సామా శ్రీనివాస్, గట్టు వెంకటేశ్వర్లు, వనిత డైమండ్ క్లబ్ లీడర్స్ మాశెట్టి గీత, సేవిత, మంగతాయారు, విజయ, మాధవి తారాసింగ్ పాల్గొన్నారు.




## గువ్వలగుట్ట ఎక్సైజ్ అధికారుల దాడి కేసులో నలుగురు నిందితులకు రిమాండ్

చందంపేట నవంబర్ 13 వార్తా మిర్రర్ :గువ్వలగుట్ట గ్రామంలో ఎక్సైజ్ అధికారులపై దాడి కేసులో నిందితులైన రామావత్ హనుమ రామావత్ రంగా రామావత్ లోకనాథ్ రామవతులక్పతి లను ఎస్సై సతీష్ రిమాండ్ పంపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచందంపేట మండలం గువ్వలగుట్ట గ్రామంలో మంగళవారం నాడు అక్రమంగా నల్ల బెల్లం పటిక విలువ చేస్తున్నారన్న సమాచారంతో జిల్లా టాస్క్ ఫోర్స్, దేవరకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ వారు తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా పట్టికను బెల్లాన్ని నిలువచేసిన రామావత్ హనుమ రామావత్ రంగా రామావత్ లోకనాథ్ రామావత్ లక్పతి లు అధికారులపై దాడి చేశారు. అదేవిధంగా అధికారుల వాహనాన్ని కూడా మోసం చేయడంతో ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ చందంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారిని బుధవారం నాడు చందంపేట ఎస్సై సతీష్ వారిని రిమాండ్ కు పంపారు. అధికారులపై దాడికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అందరూ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.



## పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా ప్రొఫెసర్ చెన్నప్ప

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 13.... ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ చెన్నప్ప పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఓయు ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాట్రిక్, ఓయూ చీఫ్ వార్డెన్ కొర్రముల శ్రీను తో పాటుపలూరు ఆయనకు అభినందనలు తెలిపారు.



## గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ బీసీ స్టూడెంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అరవింద్ చందుపట్ల

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 13... గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ బీసీ స్టూడెంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సికింద్రాబాద్ సీతాఫల్మండి కి చెందిన అరవింద్ చందుపట్ల నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ బీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల రామకృష్ణ నియామకపు పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అరవింద్ చందుపట్ల మాట్లాడుతూ బీసీల ఐక్యతకు, సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.



## ఎమ్మెల్యేను అసభ్యంగా దూషించిన వ్యక్తిపై ఫిర్యాదు

ఉప్పల్, వార్త మిర్రర్,నవంబర్13:ఉప్పల్ ఎమ్మెల్యే బందర్ లక్ష్మారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలకు పాల్పడిన వ్యక్తిపై ఉప్పల్ పోలిసులకు బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు.గత శుక్రవారం ఉప్పల్ మహంకాళీ ఆలయ సమావేశంలో చెలరేగిన వివాదంలో ఉప్పల్ ప్రాంతానికి చెందిన లింగంపల్లి రామకృష్ణ అనే వ్యక్తి స్థానిక శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డిని అసభ్య పదజాలంతో దూషిస్తూ లక్ష్మారెడ్డి ఉప్పల్ కు చెందిన వాడు కాదని,ఈ ప్రాంతానికి మహంకాళీ గుడికి సంబంధం లేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పై లింగంపల్లి రామకృష్ణ మాట్లాడిన మాటలు విడియోల్లో స్పష్టంగా రికార్డ్ అయ్యాయి.ఈ సంఘటనపై టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాస శేఖర్ ఆధ్వర్యంలో రామకృష్ణపై ఉప్పల్ సబ్ ఇన్స్పెక్టర్ మాదవ రెడ్డికి రాతపూర్వకంగా పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అనే కనీస గౌరవం లేకుండా పత్రికల్లో రాయలేని విధంగా మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న లక్ష్మారెడ్డి పై అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని,నాలుక చీరేస్తామని హెచ్చరించారు.పోలీసులు వెంటనే అతన్ని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు ఉండాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విబి.నరసింహ,చేర్యాల శ్రీనివాస్, పార్నంది నర్సింగ్ రావు,మొగలిపాక రాంచందర్,ఎడ్ల పరమేష్,సుందర్,హనీఫ్,అశోక్ చారి,బాబు,బాలు, అవినాష్ యాదవ్,గణేష్ పాల్గొన్నారు.

# జీవితాలను తీర్చిదిద్దిన చదువులతల్లి ఎయుకు ఋణ పడిఉంటాం




విశాఖపట్నం వార్త మిర్రర్ తల్లిదండ్రులు జన్మనిస్తే చదువుల తల్లి ఆంధ్రా విశ్వవిద్యాలయం జీవితాన్నిచ్చిందని విశాఖపట్నం వెస్ట్ సబ్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అన్నెపు నరసింహమూర్తి ఉద్విగ్నంగా పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆంధ్రా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన బియాండ్ ది బ్యాడ్జ్ పబ్లిక్ సేఫ్టీ లీడర్ షిప్ అండ్ లైఫ్ ఇన్ యూనిఫామ్ కార్యక్రమంలో పాల్గొని తన మనసులోని భావాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశం గర్వించే మహోన్నతులను తయారు చేసిన చదువులతల్లి ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య నభ్యసించి జీవితంలో పైకి ఎదగడం ఒక మధురానుభూతి అని అన్నారు. విద్యార్థుల సంధించిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ అత్యంత వెనుక బడిన ప్రాతం నుంచి వచ్చిన తాను ఎయు వేదికగా ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ ను కూడా అందుకున్నా నన్నారు. అందుకే ఎయుకు వస్తే తన స్వంత ఇంటికి వచ్చిన అనుభూతి కలుగు తుందన్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న పోలీస్ అధికారి విధి నిర్వహణలో అన్ని వైపుల నుంచి పలు రకాల ఒత్తిడిలు ఉంటాయని, వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రజలకు చేరువగా మంచి సేవలు చేయడంలోనే ఆత్మ సంతృప్తి ఉంటుందన్నారు. సమాజంలోని ప్రజలంతా యూనిఫామ్ లేని పోలీసులేనని, వారు క్రమశిక్షణతో మెలుగుతూ విధినిర్వహణలో ఉన్న పోలీసులకు బాగా సహకరిస్తే సమాజంలో శాంతి భద్రతలు పరిఢవిల్లు తాయన్నారు. అభివృద్ధి జరగాలన్నా, ప్రజలు సుఖ శాంతులతో జీవించాలన్నా లా అండ్ ఆర్డర్ చాలా కీలక మన్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన పౌర హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ మసలు కోవాలన్నారు. విశాఖ నగరంలో యువత సోషల్ మీడియా వలలోనూ, మత్తు పదార్థాల జోలికి వెళ్ళకుండా బాగా చదువుకుని తల్లి దండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. జీవితంలో పైకి ఎదగడానికి పబ్లిక్ రిలేషన్స్ కూడా ముఖ్యమే ఈ కార్యక్రమంలో పలువురు ఎయు పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖనగరాని అభివృద్ధి పరచడంలో కీలక బాధ్యత జీవీఎంసీ అధికారుల దేనని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు

విశాఖపట్నం వార్తమిర్రర్ మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోగల ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ, సంక్షేమ పథకాలు అందిస్తూ నగరాన్ని అభివృద్ధి పరచడంలో కీలక బాధ్యత జీవీఎంసీ అధికారుల దేనని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ రెండవ జోన్ అభివృద్ధి , ప్రజల సమస్యలపై కొమ్మాది లో గాయత్రి కాలేజీ సమావేశ మందిరంలో రెండవ జోన్కు సంబంధించి జోనల్ స్థాయి అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జోనల్ స్థాయిలో స్థాయిలో గల అన్ని విభాగాల్లో ఉన్న సమస్యలను, అభివృద్ధి పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జోనల్ కమిషనర్ పి. సింహాచలం కమిషనర్ కు వివరించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి జోన్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, నూతన పనుల ప్రతిపాదనలు తో పాటు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో జోనల్ స్థాయి అధికారులు కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. రెండో జోన్ పరిధిలో తొమ్మిది వార్డులలో 2,63,000 మంది ప్రజలు 118.24 స్క్వేర్ కిలోమీటర్ల గల ప్రాంతంలో నివసిస్తున్నారని ,అందులో రూ. 1, 0 6,403 నివాసాలు ఉన్నాయని, అందులో 98, 403 ఆస్తి పన్నుల అసెస్మెంట్ లు కలవని, వారికి నిత్యం పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని అలాగే అక్కడ నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జోన్ పరిధిలో విలీనమైన గ్రామాలకు రోడ్లు కాలువలు పూర్తిస్థాయిలో వేసేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే రోడ్లుకు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు పనులు చేసేటప్పుడు ప్రణాళికా యుతంగా పరిశీలించి పనులు చేపట్టాలన్నారు.అన్ని ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. కొండవాలు ప్రాంతాలలో కొండ చర్యలు విరిగి పడకుండా రక్షణ గోడలు నిర్మాణానికి చర్యలు చేపట్టారన్నారు. స్మశాన వాటికలలో మౌలిక వసతులు కల్పించాలని, రోడ్లు మరమ్మతులు , విస్తరణ, కాలువలు ,ఫుట్పాత్తులు మొదలైన మౌలిక సదుపాయాలకు ప్రతిపాదన చేపట్టాలన్నారు. వర్షాల్లో కాలువలు పొంగి పొర్లకుండా ముందస్తుగా పూడికలు తీయాలన్నారు ., ప్రజలకు తాగునీరు పూర్తిస్థాయిలో అందించాలని ప్రతి ఇంటికి క మంచినీటి కొళాయి కనెక్షన్ ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వీధిలైట్ల నిర్వహణ ఎమినిటీ వార్డు కార్యదర్శులు నిత్యం పరిశీలన జరపాలని, రోజు వీధిలైట్లపై జోనల్ కార్యాలయానికి ఫిర్యాదులు అందుతున్నందున వాటిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల నుండి ప్రజాప్రతినిదుల నుండి వినతులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఓపెన్ స్పేసులను రక్షణ గోడలు నిర్మించి గ్రీన్ బెల్ట్ గా అభివృద్ధి చేయాలన్నారు. ప్రజలకు నిత్యం అందించే తాగునీరు కొరకు జీవీఎంసీ కి రూ 130 కోట్లు ఖర్చు అవుతుందని , గుర్తించిన నీటి కనెక్షన్లకు అసెస్మెంట్ లు వేసి నీటి చార్జీలు వసూలు చేయాలన్నారు. ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పనులు చాలా తక్కువగా వసూలు జరుగుతుందని, రెవెన్యూ అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.మధురవాడ అభివృద్ధి చెందుతున్న ప్రాంతం అయినందున పరిశ్రమలు ,ఐటీ కంపెనీలు అధికంగా వస్తున్నాయని, ఇక్కడ నివసించే ప్రజలకు సతశాతం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పీజీర్స్



కార్యక్రమంలో ఎక్కువగా పట్టణ ప్రణాళిక విభాగంపై ఫిర్యాదులు వస్తున్నాయని, అక్రమ నిర్మాణాలను వార్డు ప్లానింగ్ కార్యదర్శులు ప్రోత్సహిస్తే వారిపై కఠిన చర్యలు క్రిమినల్ కేసులు పెడతామన్నారు. త్వరలో అక్రమ నిర్మాణాల నియంత్రణకు ప్రత్యేక తనిఖీ బృందాలను జీవీఎంసీ ప్రవేశపెడుతుందన్నారు. వార్డు కార్యదర్శిలు బాధ్యతతో విధులు నిర్వహించాలని అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. బిల్డింగ్ పర్మిషన్ విషయమై షార్ట్ ఫాల్ నోటీసు ఇచ్చిన తర్వాత కూడా నిర్మాణాలు జరుగుతున్నాయని , వాటిని అరికట్టాలని, అలాగే షార్ట్ ఫాల్స్ ఫీజులను చెల్లించడంలో భవన నిర్మాణదారులను లైసెన్సు సర్వేయర్లు బిల్డింగ్ పర్మిషన్లను పొందేలా భవన నిర్మానుదారులకు అవగాహన కల్పించాలన్నారు. యుసి డి విభాగం ద్వారా వెల్ఫేర్ కార్యదర్శులు ప్రజలకు అందించవలసిన సంక్షేమ పథకాలు, బ్యాంకు లోన్లు, పెన్షన్లు, ఎస్ హెచ్ జి గ్రూపులు ఏర్పాటు లో విధులు నిర్వహించాలని, పేదరిక నిర్మూలన దిశగా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని, ఎస్ హెచ్ జి ప్రొఫైల్ యాప్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని, జనవరి ఒకటి తరువాత సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించడం జరుగుతుందని అందుకోసం 45 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలను ప్రజల్లో విరివిగా ప్రచారం చేయాలని, ప్రతి ఇంటి నుండి శత శాతం వ్యర్థాలు సేకరించి బిన్ ఫ్రీ సిటీ గా విశాఖ నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని కమిషనర్ తెలిపారు. ప్రధాన రోడ్లు, ప్రధాన జంక్షన్ లోనే మాత్రమే పరిశు భ్రతాచర్యలు చేపట్టకుండా వీధులలో మారుమూల ప్రాంతాల్లో కూడా నిత్యం ఇంటింటి నుండి వ్యర్థాలను సేకరించి రోజు గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషనులకు తరలించాలన్నారు. విజయవాడలో చెత్త వాహనాలు సేకరించిన వాహనాలు వెనుక 45 రోజులు తను వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ పర్యవేక్షించానని కమిషనర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని విభాగాల అధికారులు ఉద్యోగులు సిబ్బంది వార్డు కార్యదర్శులు చిత్తశుద్ధితో పనిచేసి రెండవ జోన్ ను అభివృద్ధి పథంలో విశాఖ నగరంలో ముందుకు తీసుకువెళ్లాలని కమిషనర్ అందరికీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ పీ. శివప్రసాదరాజు, అదనపు కమిషనర్ ఆర్ సోమన్నారాయణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ , యు సి డి ప్రాజెక్టు డైరెక్టర్ పీఎం సత్యవేణి, పర్యవేక్షక ఇంజనీర్ సాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు శాంతిరాజు ,చిరంజీవి ,ఏడుకొండలు, సహాయ వైద్యాధికారి డాక్టర్ ఎన్ కిషోర్ బయాలజిస్ట్ సాంబమూర్తి ఏపిడీలు ,ఏసీపీలు , ఆర్వో ,ఆర్ఐలు, అందరు వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు



## బద్దం శ్రీష మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

నాగోల్ (పిఎన్ఆర్) కన్వెన్షన్ హాల్లో ప్రముఖ వ్యాపారవేత్త బద్దం నిఖిల్ గౌడ్–అలేఖ్య కూతురి మొదటి పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, మాజీ యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలమెట్ల శ్రీహరి, రాచకొండ రవీంద్రచారి, వసుంధర ఫర్నిచర్ అధినేత బాల నరసింహ, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ గౌడ్ గారితో కలిసి చిన్నారి బద్దం శ్రీష కు చిరు కానుకలు అందించి జన్మదిన అభినందనలు తెలిపారు



## నిబద్ధత పార్టీ క్రియాశీల కార్యకర్తకు దక్కిన గౌరవం

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 13:తిరుమల తిరుపతి దేవస్థానము బోర్డ్ మెంబర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నన్నూరి నర్సిరెడ్డిని వారి నివాసంలో కలసి కాప్రా టీటీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ నిబద్ధత,క్రియాశీల కార్యకర్తను నారా చంద్రబాబు నాయుడు గుర్తించి గౌరవించారని వారన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా తెలుగు దేశం పార్టీ మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు, ఉప్పల్ నియోజకవర్గ అడహాక్ కమిటీ మెంబర్ గడ్డ మీది రాములు యాదవ్,తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వరరావు,కొమ్ము ఉపేందర్,బింగి భిక్షపతి,నాగరాజు,బొళ్ళ వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## నాగారంలో కబ్జాకు గురైన రహదారిని తొలగించిన హైడ్రా తూర్పు హనుమాన్ నగర్ కాలనీకి రూట్ క్లియర్



కబ్జాదారులపై కీసర పోలీసులకు ఫిర్యాదు నాగారం,వార్త మిర్రర్,నవంబర్ 13:కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని తూర్పు హనుమాన్ నగర్లో 40 అడుగుల వెడల్పు గల రహదారిపై నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి నిర్మించిన అక్రమ కట్టడాన్ని హైడ్రామా అధికారులు కూల్చివేశారు.స్థానిక కాలనీలను ప్రధాన రహదారికి అనుసంధానించడానికి కీలకమైన రహదారిని హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ ఆదేశాలు జారీ చేశారు.ఈస్ట్ హనుమాన్ నగర్ కాలనీవాసులు ఈ చర్యను స్వాగతించారు.క్లియర్ చేసిన ప్రదేశంలో సరైన రహదారిని నిర్మించాలని హైడ్రా నాగారం మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.రహదారిని కబ్జా చేసిన నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డిపై కీసర పోలీస్ స్టేషన్లో హైడ్రాధికారులు ఫిర్యాదు చేశారు.



## బంగారం కొనేవారికి శుభవార్త.. ధర ఎంతో తెలిస్తే ఎగిరి గంతేస్తారు

బంగారాన్ని ఇష్టపడని వాళ్లు ఎవ్వరూ ఉండరు. గోల్డ్ ఉపయోగపడే వస్తువే కాదు.. సేఫ్ ఇన్వెస్ట్మెంట్ కూడా. గత కొద్దిరోజులుగా బంగారం ధరలు నేలచూపులు చూస్తున్నాయి.. ఆ వివరాలు దీపావళి తర్వాత నుంచి బంగారం, వెండి ధరలు నేలచూపులు చూస్తున్నాయి. గత మూడు రోజుల్లో సుమారు రూ. 2500 మేరకు బంగారం ధర తగ్గగా, వెండి ధర కిలోకు రూ. 5 వేలు తగ్గింది. అంతర్జాతీయంగా బంగారం నిల్వలు, ద్రవ్యోల్బణం లాంటి అంశాలు దేశీయంగా బంగారం ధరలపై ఎఫెక్ట్ చూపిస్తున్నాయి. ఇక బుధవారంతో పోలిస్తే.. ఇవాళ బంగారం రేట్లు మళ్లీ తగ్గాయి. అయితే ఏ మేరకు తగ్గాయన్నది ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి..